RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 116 | మంగళవారం 1 సెప్టెంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

# పదేళ్లలో చేయలేనిది రెండేళ్లలో చేశాం

### కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి ఫైర్

**మూసారాంబాగ్ వద్ద కొత్త బ్రిడ్జిని ప్రారంభించిన ముఖ్యమంత్రి**

**పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేనిది రెండేళ్లలో చేసి చూపించామన్న సీఎం**

**కేసీఆర్ ఒక్కరే రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారని తీవ్ర ఆరోపణ**

**ప్రతి నెలా 1వ తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని వెల్లడి**



గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీరుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట – మూసారాంబాగ్ వద్ద మూసీ నదిపై నూతనంగా నిర్మించిన వంతెనను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్ల పాలనలో సాధ్యం కాని పనులను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే పూర్తి చేసి చూపిందని పేర్కొన్నారు.వర్షం వస్తే మునిగిపోయే పాత వంతెన స్థానంలో నూతన వంతెనను నిర్మించాలని పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎందుకు ఆలోచించలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అంబర్‌పేట నియోజకవర్గంలో సరైన ప్రభుత్వ కార్యాలయాలు లేవని, స్థానిక ప్రజల సౌకర్యార్థం ఇక్కడ ప్రభుత్వ భవనాలను నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా, 10 ఎకరాల స్థలంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామని ప్రకటించారు. బతుకమ్మ కుంట కబ్జాకు పాల్పడుతున్న వారి వెనుక ఎవరి హస్తముందో ప్రజలు గమనించాలని ఆయన కోరారు.తాము బాధ్యతలు చేపట్టే సమయానికి రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని, కనీసం ఏడో తేదీ వచ్చినా ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేని దయనీయ స్థితి నెలకొని ఉండేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలించిన 16 మంది ముఖ్యమంత్రులు కలిసి కేవలం రూ. 70 వేల కోట్లు అప్పు చేస్తే, కేసీఆర్ ఒక్కరే తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రూ. 8.11 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు. తమ ప్రభుత్వం చెరువులను కబ్జా చేసి విల్లాలు, ఫామ్‌హౌస్‌లు నిర్మించడం లేదని, కేవలం ఆక్రమణలను తొలగించి జలవనరులను కాపాడుతోందని స్పష్టం చేశారు. గతంలో తనను విమర్శించిన ఉద్యోగులే ఇప్పుడు తమ పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ప్రస్తుతం ప్రతి నెలా 1వ తేదీనే వేతనాలు చెల్లిస్తున్నామని గుర్తు చేశారు. గత, ప్రస్తుత ప్రభుత్వాల పనితీరును బేరీజు వేసుకోవాలని ఆయన ఉద్యోగులను కోరారు. రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నామని ముఖ్యమంత్రి వివరించారు.



### మీరు భారీ మూల్యం

## చెల్లించుకోక తప్పదు..

న్యూయార్క్‌లో భారత జాతీయ జెండాను అవమానించిన ఖలిస్థానీ వేర్పాటు వాదులకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఇలాంటి వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఎక్స్ వేదికగా హెచ్చరించారు. న్యూయార్క్‌లో మ్యాడిసన్ స్వ్కేర్ గార్డెన్ వేదికగా జరిగిన సభలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ హాజరైన సందర్భంగా స్టేడియం బయట జరిగిన ఈ ఘటన తాలూకు వీడియోను మంత్రి నెట్టింట షేర్ చేశారు.'ఆర్ఎస్ఎస్‌ను లేదా బీజేపీని విమర్శించే హక్కు మీకు ఉందని మేము ఎప్పటి నుంచో చెబుతూనే ఉన్నాము. కానీ మా దేశాన్ని అవమానించవద్దు. మీరు ఓ విషయాన్ని జాగ్రత్తగా వినండి.

2



### జావెలిన్ మిసైల్స్ తయారీ..

## టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌తో ఒప్పందం

యుద్ధ ట్యాంకులను ధ్వంసం చేయగలిగిన జావెలిన్ మిసైల్స్‌ను భారత్‌లో తయారు చేసేందుకు టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, జావెలిన్ జాయింట్ వెంచర్ (జేజేవీ) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం, భారత్‌లో మిసైల్స్ అసెంబ్లీ అండ్ ఇంటిగ్రేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. అమెరికాకు చెందిన రక్షణ రంగ సంస్థలు లాక్‌హీడ్ మార్టిన్, ఆర్‌టీఎక్స్ బిజినెస్ సంయుక్తంగా జేజేవీని ఏర్పాటు చేశాయి. ఒప్పందం కుదిరిన విషయంపై ఆ సంస్థలు ప్రకటన విడుదల చేశాయి. అమెరికా నుంచి జావెలిన్ మిసైల్స్ కొనుగోలుకు భారత ఆర్మీ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే.

2



### పెట్రోల్‌లో ఇథనాల్ శాతం

## వెల్లడించాలని పిటిషన్.. సుప్రీంకోర్టు కీలక నిర్ణయం..

పెట్రోల్ బంకుల్లో విక్రయించే ఇంధనంలో ఎంత శాతం ఇథనాల్ ఉందో తప్పనిసరిగా వెల్లడించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు స్వీకరించలేదు. అయితే ఈ అంశంపై పిటిషనర్ సంబంధిత హైకోర్టును, సమర్థ అధికారిని ఆశ్రయించవచ్చని తెలిపింది. అడ్వొకేట్ నరేంద్ర కుమార్ గోస్వామి ఈ పిటిషన్ దాఖలు చేశారు. పెట్రోల్ బంకుల్లోని డిస్పెన్సింగ్ నాజిల్స్‌పై పెట్రోల్‌లో కలిపిన ఇథనాల్ శాతాన్ని స్పష్టంగా ప్రదర్శించాలని ఈ పిటిషన్‌లో నరేంద్ర కోరారు.

### ఏ ప్రభుత్వమైనా టైటిల్ మారింది తప్ప.. దోపిడీ

## విధానాలు మారలేదు: టీబీజేపీ చీఫ్



భూమి వివరాల కోసం బీఆర్ఎస్ హయాంలో తీసుకొచ్చిన ధరణి కంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి ఇంకా దరిద్రంగా ఉందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మండిపడ్డారు. 22 ఏ తో దాదాపు 50 లక్షల మంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 22 ఏ జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్ధిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీజేపీ మహాధర్నా నిర్వహించింది.



### సెప్టెంబర్ 5న ఇండియా గేట్

## మార్చ్‌పై సుప్రీం కీలక వ్యాఖ్యలు

సెప్టెంబర్ 5న ఢిల్లీలో నిర్వహించనున్న జజీరా ఇండియా గేట్ మార్చ్ అంశంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రతి ఒక్కరూ చట్ట పరిధిలోనే వ్యవహరిస్తారని ఆశిస్తున్నామని ధర్మాసనం పేర్కొంది. శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత పోలీసులు, ప్రభుత్వాలపై ఉందని స్పష్టం చేసింది.

### ఇంకెంత మంది ఆడబిడ్డలు

## బలైతే ప్రభుత్వం మేల్కొంటుంది



తెలంగాణలో ఆడబిడ్డల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. తుక్కుగూడలో నర్స్ హత్య ఘటనపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆస్తులకే కాదని.. ప్రజల ప్రాణాలకు కూడా భద్రత లేకుండా పోయిందని విమర్శించారు. గురుకులంలో చదివి, పేదరికాన్ని జయించి నర్సుగా సేవలందిస్తున్న ఆడబిడ్డ దారుణహత్యకు గురికావడం తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య అనంతరం అత్యాచారం జరిగినట్లు వస్తున్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయన్నారు.

### ఎడ్యుకేషన్ హబ్‌గా

## హుస్నాబాద్: మంత్రి పొన్నం ప్రభాకర్



జిల్లాలోని హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన కొనసాగుతోంది. ఉమ్మాపూర్‌లో రూ. 7.28 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న శాతవాహన యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల బాలికలు, బాలుర నూతన హాస్టల్ భవనాలకు మంత్రి శంకుస్థాపన చేశారు.

### భూభారతి తెచ్చి

## రైతుల కష్టాలు పరిష్కరించాం: పొంగులేటి

గతంలో ప్రజలను పట్టించుకోని నేతలు.. తమకు నీతులు చెబుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో రెవెన్యూ మంత్రి ఏనాడైనా ప్రజలను కలిసారా అని ప్రశ్నించారు. మహబూబాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు పొంగులేటి శంకుస్థాపన చేశారు. కేససముద్రంలో బహిరంగ సభలో మంత్రులు సీతక్క, పొంగులేటి పాల్గొన్నారు.



# మీరు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు..

## కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వార్నింగ్

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

న్యూయార్క్‌లో భారత జాతీయ జెండాను అవమానించిన ఖలిస్థానీ వేర్పాటు వాదులకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఇలాంటి వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఎక్స్ వేదికగా హెచ్చరించారు. న్యూయార్క్‌లో మ్యాడిసన్ స్క్వేర్ గార్డెన్ వేదికగా జరిగిన సభలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ హాజరైన సందర్భంగా స్టేడియం బయట జరిగిన ఈ ఘటన తాలూకు వీడియోను మంత్రి నెట్టింట షేర్ చేశారు.'ఆర్ఎస్ఎస్‌ను లేదా బీజేపీని విమర్శించే హక్కు మీకు ఉందని మేము ఎప్పటి నుంచో చెబుతూనే ఉన్నాము. కానీ మా దేశాన్ని అవమానించవద్దు. మీరు ఓ విషయాన్ని జాగ్రత్తగా వినండి. మా దేశాన్ని, జెండాను అవమానిస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు' అని కేంద్ర మంత్రి తన పోస్టులో వార్నింగ్ ఇచ్చారు.వీడియోలో కనిపించిన దాని ప్రకారం, స్టేడియం బయట ఖలిస్థానీలు నానా రభసా సృష్టించారు. ఓ వ్యక్తి తన కాలికి భారత జాతీయ జెండాను చుట్టుకుని అటూ ఇటూ ఊపుతూ అవమానించాడు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని నెట్టింట పలువురు డిమాండ్ చేశారు. నిందితులను గుర్తించాలని యూఎస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆర్ఎస్ఎస్ సంస్థ 100 ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో ాాంజూాణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటైన ఈ సభలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రసంగించారు. అమెరికాలో ఉంటూ ఉపాధి పొందే వారు కర్మ భూమి పట్ల తమ బాధ్యతను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. వివిధ దేశాల్లో హిందువులు బాధ్యతాయుత జీవనంతో ఆదర్శవంతంగా నిలవాలని అన్నారు.

# జావెలిన్ మిసైల్స్ తయారీ.. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌తో ఒప్పందం

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

యుద్ధ ట్యాంకులను ధ్వంసం చేయగలిగిన జావెలిన్ మిసైల్స్‌ను భారత్‌లో తయారు చేసేందుకు టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, జావెలిన్ జాయింట్ వెంచర్ (జేజేవీ) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం, భారత్‌లో మిసైల్స్ అసెంబ్లీ అండ్ ఇంటిగ్రేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. అమెరికాకు చెందిన రక్షణ రంగ సంస్థలు లాక్‌హీడ్ మార్టిన్, ఆర్‌టీఎక్స్ బిజినెస్ సంయుక్తంగా జేజేవీని ఏర్పాటు చేశాయి. ఒప్పందం కుదిరిన విషయంపై ఆ సంస్థలు ప్రకటన విడుదల చేశాయి. అమెరికా నుంచి జావెలిన్ మిసైల్స్ కొనుగోలుకు భారత ఆర్మీ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే.జావెలిన్ మిసైల్ ఉత్పత్తికి సంబంధించి అన్ని అంశాలను పరిశీలించిన అనంతరం టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌ను ప్రధాన భాగస్వామ్య సంస్థగా ఎంపిక చేశామని జేజేవీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఎమ్ఓయూ ప్రకారం, జావెలిన్ మిసైల్స్‌కు సంబంధించి తుది అసెంబ్లీ, ఇంటిగ్రేషన్ కేంద్రాన్ని ఇరు సంస్థలు ఏర్పాటు చేయనున్నాయి. విడిభాగాల ఉత్పత్తి అవకాశాలను కూడా పరిశీలించనున్నాయి. భవిష్యత్తులో కూడా భారత్‌లో జావెలిన్ వ్యవస్థల ఉత్పత్తికి సహకరించేందుకు అంగీకారం కుదిరింది.జావెలిన్ అగ్రిమెంట్ గురించి గత వారం అమెరికా రాయబారి సెర్గియో మాట్లాడుతూ రక్షణ రంగంలో యూఎస్, భారత్‌ల మధ్య ఉన్న బలమైన సంబంధాలకు ఇది ఒక నిదర్శనమని అన్నారు. కలిసి పనిచేస్తే ఇరు దేశాల కంపెనీలకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. జావెలిన్ మిసైల్‌ను యూఎస్ ఆర్మీ ఇప్పటికే వినియోగిస్తోంది. అంతర్జాతీయంగా అనేక దేశాలు దీన్ని వినియోగిస్తున్నాయి. సైనికులు తమ భుజంపై నుంచి ప్రయోగించే ఈ మిసైల్స్ యుద్ధ ట్యాంకులతో పాటు అనేక ఇతర ఆర్మర్డ్ (రక్షణ కవచం) మిలిటరీ వాహనాలను, శత్రుస్థావరాలను ధ్వంసం చేస్తాయి.

# సెప్టెంబర్ 5న ఇండియా గేట్ మార్చ్‌పై సుప్రీం కీలక వ్యాఖ్యలు

ఇంటర్నెట్ డెస్క్:

సెప్టెంబర్ 5న ఢిల్లీలో నిర్వహించనున్న జబూ ఇండియా గేట్ మార్చ్ అంశంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రతి ఒక్కరూ చట్ట పరిధిలోనే వ్యవహరిస్తారని ఆశిస్తున్నామని ధర్మాసనం పేర్కొంది. శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత పోలీసులు, ప్రభుత్వాలపై ఉందని స్పష్టం చేసింది. బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో పలువురు అంతర్జాతీయ ప్రముఖులు ఢిల్లీకి రానున్నారని, ఈ సమయంలో మార్చ్‌లు నిర్వహించడం వల్ల నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.అయితే, ముందస్తు ఊహాగానాల ఆధారంగా ఆదేశాలు జారీ చేయలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్లు తమ విజ్ఞప్తులను కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు నియమించిన హైపవర్ కమిటీ ఎదుట ఉంచాలని సూచించింది. ఈ అంశంపై తదుపరి విచారణను సెప్టెంబర్ 10కి వాయిదా వేసింది.

# పెట్రోల్‌లో ఇథనాల్ శాతం వెల్లడించాలని పిటిషన్.. సుప్రీంకోర్టు కీలక నిర్ణయం..

ఇంటర్నెట్ డెస్క్:

పెట్రోల్ బంకుల్లో విక్రయించే ఇంధనంలో ఎంత శాతం ఇథనాల్ ఉందో తప్పనిసరిగా వెల్లడించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు స్వీకరించలేదు. అయితే ఈ అంశంపై పిటిషనర్ సంబంధిత హైకోర్టును, సమర్థ అధికారిని ఆశ్రయించవచ్చని తెలిపింది. అడ్వొకేట్ నరేంద్ర కుమార్ గోస్వామి ఈ పిటిషన్ దాఖలు చేశారు. పెట్రోల్ బంకుల్లోని డిస్పెన్సింగ్ నాజిల్స్‌పై పెట్రోల్‌లో కలిపిన ఇథనాల్ శాతాన్ని స్పష్టంగా ప్రదర్శించాలని ఈ పిటిషన్‌లో నరేంద్ర కోరారు. వినియోగదారులకు ఇచ్చే పెట్రోల్ బిల్లులు, రసీదులపై కూడా ఇథనాల్ శాతాన్ని ముద్రించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. వినియోగదారులు తాము కొనుగోలు చేస్తున్న ఇంధనంలో అసలు ఏమి ఉందో తెలుసుకునే హక్కు కలిగి ఉన్నారని పిటిషనర్ వాదించారు. అయితే ఈ పిటిషన్ ప్రభుత్వ ఈ20 విధానాన్ని వ్యతిరేకించేది కాదని, కేవలం ఇంధనంపై పారదర్శకత, వినియోగదారుల అవగాహన కోసమేనని తెలిపారు. ఈ20 పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్, 80 శాతం పెట్రోల్ ఉంటుంది  దిగుమతి చేసుకునే ముడి చమురుపై భారత్ ఆధారపడటాన్ని తగ్గించడం, ఉద్గారాలను తగ్గించడం, దేశీయంగా ఉత్పత్తి చేసే బయోఫ్యూయల్స్ వినియోగాన్ని పెంచడం ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు. అయితే ఈ20 ఇంధన వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, ముఖ్యంగా అధిక ఇథనాల్ మిశ్రమాల కోసం రూపొందించని పాత వాహనాల విషయంలో ఎదురయ్యే సమస్యలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# రక్షణ సహకారం అత్యంత ప్రాధాన్యత


## ఆర్మేనియా ప్రధాని పషిన్యాన్‌తో ప్రధాని మోదీ భేటీ

బిష్కెక్ (కిర్గిజిస్థాన్), అన్వేషనేత్రం ప్రతినిధి

కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ాజూ) సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్మేనియా ప్రధాని నికోల్ పషిన్యాన్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. చరిత్రాత్మకంగా ఇరు దేశాల మధ్య ఉన్న దృఢమైన అనుబంధాన్ని, స్నేహపూర్వక సంబంధాలను ఈ భేటీ మరింత బలోపేతం చేసింది.

### రక్షణ రంగంలో కీలక భాగస్వామ్యం

భారత్-ఆర్మేనియా సంబంధాలలో రక్షణ సహకారం అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగంగా మారింది. 2020లో స్వదేశీ సాంకేతికతతో తయారైన 'స్వాతి' వెపన్ లొకేటింగ్ రాడార్ కొనుగోలుతో మొదలైన ఈ భాగస్వామ్యం, ఆ తర్వాత వేగంగా పుంజుకుంది. ఆర్మేనియా.. భారత్ నుంచి పినాక మల్టీ-బ్యారెల్ రాకెట్ లాంచర్ వ్యవస్థలు, ఆకాశ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, ఏటీఏజీఎస్ (ూూూ+ూ) ఆర్టిలరీ తుపాకులు, ఎమ్ఎఆర్‌జీ (హీూ=+) 155ఎఎ సెల్ఫ్-ప్రొపెల్డ్ హోవిట్జర్లు, ఎఎల్ఎస్-51 డ్రోన్లు ఇంకా జెన్ యాంటీ-డ్రోన్ వ్యవస్థల వంటి అత్యాధునిక



ఆయుధాలను కొనుగోలు చేస్తోంది.

### పశ్చిమాసియా సంక్షోభం -- భారతీయుల తరలింపు

ఇటీవల పశ్చిమాసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో, ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయ పౌరులను సురక్షితంగా ఖాళీ చేయించడంలో ఆర్మేనియా ప్రధాని అందించిన సహకారానికి ప్రధాని మోదీ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల ఆర్మేనియా పార్లమెంటరీ ఎన్నికల్లో విజయం సాధించిన పషిన్యాన్‌కు ప్రధాని మోదీ ఇదివరకే శుభాకాంక్షలు తెలిపారు. బిష్కెక్ చేరుకున్న ప్రధాని మోదీ, సదస్సుకు ముందు రాజధానిలోని మహాత్మా గాంధీ స్మారక చిహ్నం వద్ద నివాళులర్పించారు. ఈ విగ్రహాన్ని 2015లో తన కిర్గిజిస్థాన్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ స్వయంగా ఆవిష్కరించారు. అక్కడి స్థానిక భారతీయులను, ఇతర వర్గాల ప్రజలను కలుసుకున్న మోదీకి 'మానస్ కిర్గిజ్ వీరగాథ కావ్య' అనే ప్రత్యేక పుస్తకాన్ని వారంతా కలిసి బహుకరించారు. పషిన్యాన్‌తో భేటీ అనంతరం ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లతో కూడా ప్రధాని సమావేశం కానున్నారు.వరల్డ్ నోమాడ్ గేమ్స్: అరేనా స్టేడియంలో జరిగే ప్రపంచ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవం, ఆ తర్వాత జరిగే అనధికారిక విందు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రధాని మోదీ.. కిర్గిజ్ రిపబ్లిక్ అధ్యక్షుడు సాదిర్ జాపరోవ్ బిష్కెక్‌తో కలిసి పాల్గొంటారు.రేపు (మంగళవారం) జరగనున్న 26వ ఎస్‌సీఓ (ాజూ) శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. ప్రాంతీయ భద్రత, ఆర్థిక పురోగతి, సభ్యదేశాల మధ్య పరస్పర సహకారాన్ని పెంపొందించడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు.

# ఏ ప్రభుత్వమైనా టైటిల్ మారింది తప్ప.. దోపిడీ విధానాలు మారలేదు: టీబీజేపీ చీఫ్

సిద్దిపేట,

భూమి వివరాల కోసం బీఆర్ఎస్ హయాంలో తీసుకొచ్చిన ధరణి కంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి ఇంకా దరిద్రంగా ఉందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మండిపడ్డారు. 22 ఏ తో దాదాపు 50 లక్షల మంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 22 ఏ జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్ధిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీజేపీ మహాధర్నా నిర్వహించింది.ఈ ధర్నాలో మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్థం లేని విధానాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తప్పు జరిగిందని ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి ఒప్పుకున్నారని గుర్తు చేశారు. తప్పును మాత్రం సరిదిద్దుకోవడం లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు బీఆర్ ఎస్ అయినా.. నేడు కాంగ్రెస్ అయినా టైటిల్ మారింది తప్ప, దోపిడి విధానాలు మారలేదని వ్యంగ్యంగా అన్నారు.403 సర్వే నెంబర్‌లో కేవలం రెండు ప్లాట్లు సమస్యల్లో ఉంటే వేలాది ప్లాట్లను నిషేధిత జాబితాలో చేర్చారని వివరించారు. అదే సర్వే నెంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు మాత్రం 22 ఏ నుంచి బయటకు ఎలా వచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమిషన్‌తో నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. పేదల భూములు గుంజుకుని ప్రభుత్వం అమ్ముకుంటున్నదని విమర్శించారు.తమ భూములు కాపాడండంటూ పేద రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని చెప్పారు. 22 ఏ నిషేధిత జాబితాపై శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 22 ఏపై స్వతంత్ర సంస్థతో విచారణ జరపాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. రైతుల కోసం బీజేపీ పోరాడుతుందని స్పష్టం చేశారు. వారి కోసం జైలుకైనా వెళ్తామని పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రారంభమయ్యే లోపు ప్రభుత్వం 22ఏ రద్దుపై నిర్ణయం తీసుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీజేపీ చీఫ్ రామచందర్ రావు సూచించారు.

### 22 ఏ జీవో తొలగించకపోతే అసెంబ్లీని ముట్టడిస్తాం: ఎంపీ

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతులకు, పేదలకు న్యాయం అన్నారని ఆ పార్టీ నేతలపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. కానీ ఇప్పుడు పేదలు, రైతుల పరిస్థితి పెనంపై నుంచి పొయ్యిలో పడినట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పయింది సరి చేస్తామన్నారని చెప్పారని.. కానీ పేదలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.భూములు విక్రయిస్తేనే రాష్ట్రాభివృద్ధి అంటున్నారని రేవంత్ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. భూమి విక్రయాలను గొప్పగా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. 22 ఏ రైతుల భూమి మీద పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు కష్టం వస్తే తహశీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. భూభారతి తెస్తే రైతు కష్టం తీరుతుందని చెప్పారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఇల్లు, రెవెన్యూ మంత్రి భూములు కూడా 22 ఏలో పడ్డాయని చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దరఖాస్తులు ఇప్పుడు ప్రజలకు చూపాలని డిమాండ్ చేశారు. గుంపు మేస్త్రి దరఖాస్తు బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు. మీ భూములు ఏ దరఖాస్తులు లేకుండా 22 ఏలో నుంచి ఎలా తీసేస్తారని ఈ సందర్భంగా వారిని సూటిగా ప్రశ్నించారు.




మరి రైతుల భూములు ఎందుకు తియడం లేదని వారిని సందేహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లాలో భూములు ఎవరికి తెలియకుండా మాయం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.కాలువుల పేరిట, ప్రాజెక్టుల పేరిట భూములు లాక్కున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు మూడు నెలలుగా జీతాలు కూడా ఇవ్వడం లేదంటూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఇక్కడి భూములు విక్రయించి.. ఆ సూట్ కేసులు ఢిల్లీకి మోస్తున్నాడని సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ఇంకో ఏడాది అయితే కాంగ్రెస్‌లో కార్యకర్తలు ఎవ్వరు ఉండరని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల భూములు నిషేధిత జాబితాలో పెట్టిన కాంగ్రెస్‌ను నిషేధించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 7వ తేదీ లోగా 22 ఏ జీవో తొలగించకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని ఎంపీ రఘునందన్ రావు హెచ్చరించారు.

# ఇంకెంత మంది ఆడబిడ్డలు బలైతే ప్రభుత్వం మేల్కొంటుంది: హరీశ్ రావు

హైదరాబాద్,

తెలంగాణలో ఆడబిడ్డల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. తుక్కుగూడలో నర్స్ హత్య ఘటనపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆస్తులకే కాదని.. ప్రజల ప్రాణాలకు కూడా భద్రత లేకుండా పోయిందని విమర్శించారు. గురుకులంలో చదివి, పేదరికాన్ని జయించి నర్సుగా సేవలందిస్తున్న ఆడబిడ్డ దారుణహత్యకు గురికావడం తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య అనంతరం అత్యాచారం జరిగినట్లు వస్తున్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అరాచకాలు పెరిగి, శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని, ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని విమర్శించారు. హోం శాఖను కూడా నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలో పరిస్థితులు ఇంత దారుణంగా మారుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. ఇంకెంత మంది ఆడబిడ్డలు బలైతే ప్రభుత్వం మేల్కొంటుందని హరీశ్ ప్రశ్నించారు. 'మహిళలకు భద్రత కల్పించలేని మీకు హోం శాఖ నిర్వహించే నైతిక హక్కు ఉందా? ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, నిందితుడికి వెంటనే శిక్ష పడేలా చేయాలి. రాష్ట్రంలో దిగజారుతున్న మహిళల భద్రతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని దీాూ పక్షాన డిమాండ్ చేస్తున్నాం' అంటూ ఎక్స్‌లో హరీశ్‌రావు పోస్ట్ చేశారు.



అన్వేషనేత్రం



హైదరాబాద్

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన సువాసిని రెడ్డి నేపాల్ పర్యటనకు వెళ్లి, ఆకస్మిక వరదల్లో చిక్కుకున్న విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు కుటుంబ సభ్యులను కలిసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, సువాసిని రెడ్డి క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సహాయ సహకారాలు ప్రభుత్వం తరపున అందిస్తామని తెలిపారు.

## పాలనలో దళితులకు మిగిలింది ఏమిటి..?

అధికారంలో ఉన్నప్పుడ దళితులకు ఇచ్చిన ఏ హామీ నెరవేర్చలేదు.

10 ఏళ్ల పాలనలో చేయలేని మీరు ఇప్పుడు ఈ ప్రభుత్వంను ప్రశ్నలు అడగడం ఎందుకు?

ప్రజలు అన్నీ గమనిస్తున్నారు..

ఎవరు పనిచేస్తున్నారు?

ఎవరు మాటలకే పరిమితమవుతున్నారు



గత బీఆర్ఎస్ పదేళ్ల పాలన విధ్వంసక పాలన అని, కాంగ్రెస్ పాలన వికాసవంతమైన ప్రజా పాలన అని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతామని చెప్పారు.

### కాంగ్రెస్ పార్టీ నేత సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) గారి కుమారుడు "భరత్ సాయి రెడ్డి-- పాలక్ పటేల్ నిశ్చితార్థ వేడుకలో" పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారు..







సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి గారి కుమారుడు భరత్ సాయి రెడ్డి-- పాలక్ పటేల్ నిశ్చితార్థ వేడుకలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. హైదరాబాద్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఈవెంటరా లో ఈరోజు సాయంత్రం నిర్వహించిన ఈ నిశ్చితార్థ వేడుకకు మాజీ సీఎల్పీ నేత, సీనియర్ నాయకులు శ్రీ కుందూరు జానారెడ్డి గారు, తెలంగాణ శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, డెయిరీ చైర్మన్ శ్రీ గుత్తా అమిత్ రెడ్డి గార్ల తో కలిసి ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన జంట భరత్ సాయి రెడ్డి-- పాలక్ పటేల్ లను ఆత్మీయంగా ఆశీర్వదించి, రాబోవు వారి యొక్క వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించిన ఎమ్మెల్యే బాలు నాయక్ గారు, ఈ శుభకార్యానికి హాజరై నూతన జంటను ఆశీర్వదించడం ఆనందంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, ఆత్మీయులు పాల్గొని కాబోయే నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.






# ఆర్ఎస్ఎస్--బీజేపీ దళిత వ్యతిరేక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం -- హెచ్.ఆర్. మోహన్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ గారి ఆదేశాల మేరకు, ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే గారు సభలో ప్రసంగించిన అనంతరం, ఆ ప్రదేశాన్ని ఆర్ఎస్ఎస్--బీజేపీ నాయకులు "శుద్ధీకరణ" పేరుతో హోమం నిర్వహించడం అత్యంత ఖండనీయమైన, అమానవీయమైన చర్య అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం దళిత నాయకుడు సభలో ప్రసంగించారనే కారణంతో రామ్‌లీలా మైదానాన్ని శుద్ధీకరించారని ప్రచారం చేయడం రాజ్యాంగ విలువలకు, సమానత్వ స్ఫూర్తికి మరియు దళిత సమాజ ఆత్మగౌరవానికి తీవ్ర అవమానం. ఇది ఒక్క మల్లికార్జున్ ఖర్గే గారిని మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా ఉన్న దళిత సమాజాన్ని అవమానించిన చర్యగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది.అంతేకాకుండా, ఉత్తరాఖండ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మహేంద్ర భట్ ఈ చర్యను సమర్థిస్తూ చేసిన వ్యాఖ్యలు మరింత దురదృష్టకరమైనవి.





ఇటువంటి వ్యాఖ్యలు సామాజిక విద్వేషాన్ని ప్రోత్సహించడమే కాకుండా భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులను అవమానపరచడమేనని హెచ్.ఆర్. మోహన్ పేర్కొన్నారు.ఈ ఘటనకు నిరసనగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ గారి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో సంబంధిత వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం కింద కేసులు నమోదు చేయాలని ఫిర్యాదులు అందజేయడం జరిగింది.ఈ క్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా, ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం పోలీస్ స్టేషన్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ ఫిర్యాదు సమర్పించి, ఆర్ఎస్ఎస్--బీజేపీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగం సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం అనే విలువలను పరిరక్షిస్తుండగా, మనువాద భావజాలాన్ని ప్రోత్సహించే ఇటువంటి చర్యలకు దేశ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని హెచ్.ఆర్. మోహన్ పిలుపునిచ్చారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఏ చర్యనైనా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిస్తే సహించేది లేదు

**మహేంద్ర భట్‌పై ఎస్సీ--ఎస్టీ చట్టం కింద చర్యలు తీసుకోవాలి**

**వరంగల్ సీపీ శ్వేతకు వినతిపత్రం అందజేసిన హన్మకొండ జిల్లా అధ్యక్షులు, వరంగల్ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ అధర్యంలో నాయకులు**

వరంగల్, ఆగస్టు 31: ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న బహిరంగ సభ అనంతరం హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో నిర్వహించినట్లు వెల్లడైన "శుద్ధీకరణ" హవన్ వివాదంపై హన్మకొండ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ అరూరి సాంబయ్య తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి ఉత్తరాఖండ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మహేంద్ర భట్ వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత గారికి కమిషనర్ గారి కార్యాలయంలో వినతిపత్రం



అందజేశారు.

ఆగస్టు 8న హల్ద్వానీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభలో పాల్గొన్నారు. అనంతరం ఆగస్టు 10న అదే ప్రదేశంలో శ్రీరామ్ సేనకు చెందిన సంస్థ ఆధ్వర్యంలో "శుద్ధీకరణ" పేరుతో హవన్ నిర్వహించినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఘటనను ఖర్గే దళితుడిగా తనను అవమానించే చర్యగా అభివర్ణించారు. ఈ అంశం రాజ్యసభలోనూ ప్రస్తావనకు వచ్చింది.

ఈ వివాదం నేపథ్యంలో ఉత్తరాఖండ్ బీజేపీ అధ్యక్షుడు మహేంద్ర భట్ శుద్ధీకరణ కార్యక్రమాన్ని సమర్థిస్తూ చేసిన వ్యాఖ్యలు మరింత రాజకీయ దుమారం రేపాయి. రామ్‌లీలా మైదానం కొన్ని నినాదాలతో "కలుషితమైందని", అందుకే శుద్ధీకరణ నిర్వహించారని ఆయన పేర్కొన్నట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, దళితుల పట్ల వివక్షకు తావిచ్చే చర్యలను సమర్థించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆరోపించింది.

"రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వ హక్కులను, దళితుల ఆత్మగౌరవాన్ని ఎవరూ కించపరిచే హక్కు లేదు. రాజకీయ భేదాభిప్రాయాలు ఉండవచ్చు కానీ కుల వివక్ష, అంటరానితనాన్ని ప్రోత్సహించే లేదా సమర్థించే చర్యలను ప్రజాస్వామ్య సమాజం సహించదు" అని అరూరి సాంబయ్య పేర్కొన్నారు.

మహేంద్ర భట్‌పై వచ్చిన ఆరోపణలు, ఆయన చేసిన వ్యాఖ్యలు, హల్ద్వానీ ఘటనకు సంబంధించిన పూర్తి అంశాలపై సమగ్ర విచారణ జరిపి, ఎస్సీ--ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం కింద వర్తించే నిబంధనలను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు. దళితుల గౌరవాన్ని కాపాడటంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ నాయకులు ముందుండి పోరాడుతుందని, దళితులపై వివక్షకు వ్యతిరేకంగా అవసరమైతే చట్టపరమైన అన్ని మార్గాల్లో పోరాటం కొనసాగిస్తామని అరురి సాంబయ్య స్పష్టం చేశారు. లివరంగల్ ఎజూ ని కలిసిన వారిలో రాష్ట్ర కమిటీ, హనుమకొండ జిల్లా చైర్మన్ ఆరురి సాంబయ్య, సిలువెరు శ్రీనివాస్, డాక్టర్ పేరుమండ్ల రామకృష్ణ,బందేల రాజ భద్రయ్య, చెపూరి చిరంజీవి,ఆశ్రం అశోక్, అరూరి రాజు, ఇల్లందు సమ్మయ్య, , కాంటెస్ట్ కార్పొరేటర్ కొడవటి రవి,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





హైదరాబాద్‌లోని కొత్తగూడలో గల ఈవెంట్రా ఫంక్షన్ హాల్‌లో జరిగిన సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే శ్రీ జగ్గారెడ్డి గారి కుమారుడు భరత్ సాయి రెడ్డి నిశ్చితార్థ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాబోయే వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సిఎం.

## , ఈరోజు గాంధీభవన్లో రంగారెడ్డి జిల్లా నాయకుల సమావేశం

డీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపికకు సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో భాగంగా, ఏఐసీసీ సూచనల మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ (ఎస్ఎస్ఏ) ద్వారా క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకుంటున్నామని కర్ణాటక ఎమ్మెల్సీ, ఏఐసీసీ కార్యదర్శి మరియు రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ పి.వి. మోహన్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీభవన్లో పాల్గొన్న జిల్లా నాయకులు చర్ల నరసింహ రెడ్డి గారు జిల్లా కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు. మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కేఎల్ఆర్ గారు మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి గారు పటేల్ రమేష్ రెడ్డి గారు షేక్ పర్వేజ్ గారు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు. కొత్త కురుమ శివకుమార్ గారు లేప భాస్కర్ రెడ్డి గారు పారిజాతం నరసింహారెడ్డి గారు మరియు జిల్లా నాయకులు మండల్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు





బాట బాగుంటే.. బతుకు బాగుంటది అని రాష్ట్రంలోని రోడ్లను అభివృద్ధి చేస్తున్న ప్రజా ప్రభుత్వం






హైదరాబాద్ మూసీ నదిపై అంబర్‌పేట నుంచి దిల్‌సుఖ్‌నగర్ మార్గంలో కొత్తగా నిర్మించిన ముసారాంబాగ్ హై లెవల్ బ్రిడ్జిని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రారంభించారు. ప్రజాప్రతినిధులతో కలిసి బ్రిడ్జిని పరిశీలించారు. బ్రిడ్జికి సంబంధించి అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు. 400 మీటర్ల పొడవైన ముసారాంబాగ్ బ్రిడ్జిని రూ. 52 కోట్లతో నిర్మించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వీ హనుమంత రావు గారు, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ గారు, అసదుద్దీన్ ఓవైసీ గారు, శాసనసభ్యులు కాలేరు వెంకటేష్ గారు, మల్‌రెడ్డి రంగారెడ్డి గారు, శ్రీగణేష్ గారు, నవీన్ యాదవ్ గారితో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# టీనేజర్లకు ఇదో డేంజర్




సోషల్ మీడియా విడిచిపెట్టరాని వ్యసనంగా మారడంపై గత కొన్నేళ్లుగా ప్రభుత్వాలు, పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే సోషల్ మీడియా సంస్థలు తమ వల్ల కలిగే దుష్ఫలితాలపై జవాబుదారీ వహించడం లేదు. అమెరికా లోని కాలిఫోర్నియా, కొలరాడో, కెంటకీ, న్యూజెర్సీ తదితర రాష్ట్రాల్లో మెటా ప్లాట్‌ఫారమ్‌లపై దాఖలైన కేసులపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. పిల్లలు మొదలు యువత వరకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లను వ్యసనపరంగా మార్చేలా మెటా కంపెనీ ఉద్దేశపూర్వకంగా వాటిని రూపొందించిందా? వీటిని అత్యధికంగా వినియోగిస్తే వినియోగదారులకు హాని తప్పదని తెలిసినా నిర్లక్షం వహించిందా? అన్న ప్రశ్నలు ఇప్పుడు ఈ కేసుల పరిశీలనలో ఎదురవుతున్నాయి. ఆత్మహత్య చేసుకున్న నలుగురు అమెరికన్ టీనేజర్ల కుటుంబాలు మెటా, టిక్‌టాక్, స్నాప్‌చాట్, యూట్యూబ్‌పై కేసులు వేశారు. వీటి వినియోగం తమ పిల్లల చావుకు దారితీసిందని ఆరోపించారు. ఇంతకు ముందెన్నడూ లేనంతగా ఇప్పుడు సోషల్ మీడియావల్ల అనర్థాలు ఎక్కువగానే కనిపిస్తున్నాయి. సోషల్ మీడియావల్ల ఎంతవరకు దుష్ఫలితాలు సంభవించాయో తెలుసుకోవడానికి 2026 ఏప్రిల్‌లో యాక్సిస్ ఇంటెలిజెన్స్ 32 దేశాల్లోని మెటా నిర్వహణపై అధ్యయనం నిర్వహించింది. ఒత్తిడి లేదా బాధ నుంచి ఉపశమనం కోసం సోషల్ మీడియాను ఎక్కువ సేపు వినియోగించడం, సోషల్ మీడియా వినియోగించలేనప్పుడు చికాకు కలగడం, చదువు, పని, నిద్ర లేదా సంబంధాలపై ప్రతికూల ప్రభావం, తదితర అంశాలపై ప్రశ్నల ద్వారా అభిప్రాయాలు సేకరించారు. ఈ అధ్యయనంలో ప్రపంచ వ్యాప్తంగా సుమారు 5.8 బిలియన్ మంది సోషల్ మీడియాకు బానిసలయ్యారని తేలింది. వీరిలో దాదాపు 24% మంది 'సమస్యాత్మక వినియోగం' స్థాయికి చేరుకుంటున్నారని బయటపడింది. అమెరికా టీనేజర్లలో 46 శాతం మంది తాము నిరంతరం ఆన్‌లైన్‌లోనే ఉంటామని వెల్లడించారు. సంవత్సరం పాటు వినియోగించిన తరువాత కుంగుబాటు లక్షణాలు దాపురిస్తున్నాయని జమా నెట్‌వర్క్ ఓపెన్‌లో ప్రచురించిన అధ్యయనం వెల్లడించింది. 2025లో ప్యూరీసెర్చ్ సర్వేలో 48% టీనేజర్లు తమపై సోషల్ మీడియా ప్రభావం ప్రతికూలంగా ఉందన్నారు. 2021లో ఒక విజిల్ బ్లోయర్ మెటా సంస్థలోని అంతర్గత పరిశోధనలను బయటపెట్టిన తరువాత మెటాపై ఇప్పుడు న్యాయ విచారణ ప్రారంభమైంది. అంతులేని స్క్రోలింగ్, స్వయం చాలకంగా వీడియోలు/ కంటెంట్ ప్లే కావడం (ఆటో ప్లే) వంటి ఫీచర్లు ఎక్కువ సేపు ప్లాట్‌ఫారమ్‌లో వినియోగదారులను కట్టిపడేస్తున్నాయి. సోషల్నెట్‌వర్క్‌లలో చేరడం చాశ్రీంశీ =ఝుං – నేపాల్ వరదలు ఓ గుణపాఠం అయితే ఇక్కడ అసలు ప్రశ్న జవాబుదారీతనం గురించి. సోషల్ మీడియావల్ల కలుగుతున్న దుష్ఫలితాలకు ఆయా టెక్ కంపెనీలు ఎంతవరకు బాధ్యత వహించాలి? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆ కంపెనీల చట్టపరమైన బాధ్యత ఇప్పుడు ప్రధాన అంశంగా మారుతోంది. ఆస్ట్రేలియా, ఇండోనేసియా, మలేసియా, బ్రెజిల్ వంటి దేశాలు 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధించాయి. బ్రిటన్, ఫ్రాన్స్, నార్వే, డెన్మార్క్ వంటి దేశాలు కూడా ఇలాంటి చట్టపరమైన చర్యలను తీసుకోవాలని యోచిస్తున్నాయి. ఇందులో వయసు నిర్ధారణ కీలక అంశంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా కనీసం 79 విద్యాసంస్థలు తమ పాఠశాలల్లో స్మార్ట్ ఫోన్ వినియోగంపై ఆంక్షలు విధించాయి. 2017లో దేశంలో బ్లూవేల్ ఛాలెంజ్ అనే ప్రమాదకరమైన ఆన్‌లైన్ ఛాలెంజ్‌గా సంచలనం కలిగించింది. ఇందులో పాల్గొనే వారిని క్రమంగా ప్రమాదకరమైన పనులు, స్వీయహాని వంటి చర్యల వైపు ప్రేరేపిస్తున్నట్టు అప్పట్లో నివేదికలు వచ్చాయి. ముంబై, కేరళ, పశ్చిమబెంగాల్, తమిళనాడు, తదితర ప్రాంతాల్లో కొంతమంది యువత ఆత్మహత్యలకు పాల్పడడంతో బ్లూవేల్ ఛాలెంజ్ ప్రభావమేనన్న అనుమానాలు రేకెత్తాయి. ముంబైలో 14 ఏళ్ల బాలుడు మరణం బ్లూవేల్ వల్లనే జరిగినట్టు ఆరోపణలు రావడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కానీ ఆధారాలు దొరకలేదు. కుటుంబచట్టం తెలుసుకోవడం మాస్ మీడియా అధ్యయనం లోకల్ న్యూస్ చదవడం కేంద్ర ప్రభుత్వం కూడా బ్లూవేల్ కేసులపై పరిశీలనకు ప్రత్యేక కమిటీని నియమించినా, బ్లూవేల్ ఛాలెంజ్ ప్రమేయం నిర్ధారించలేకపోయారు. సోషల్ మీడియా వినియోగ వ్యసనానికి అతుక్కుపోయే పిల్లలకు భద్రత కల్పించాలన్న లక్షంతో 13, 17 ఏళ్ల వయసున్న టీనేజర్ల కోసం దీన్ని తయారు చేశారు. వయసుకు అనుగుణమైన భద్రత వ్యవస్థలు ఇందులో ఉంటాయి. స్వీయహాని, ఆత్మహత్య, ఈటింగ్ డిజార్డర్లు, హింస, ప్రమాదకరమైన కార్యకలాపాలు, లైంగిక కంటెంట్, గ్రాఫిక్ మెటీరియల్, ప్రమాదకరమైన ఛాలెంజ్‌లు వంటి అంశాలకు సంబంధించి అదనపు రక్షణలుంటాయి. ఎక్కువ సేపు ఛాట్ చేయకుండా ఉండేందుకు బ్రేక్ రిమైండర్లు ఉంటాయి. అలాగే తాము మాట్లాడుతున్నది మనిషితో కాకుండా కృత్రిమ మేథతోనే అన్న స్పృహను గుర్తు చేసే సూచనలు ఉంటాయి. తీవ్రమైన స్వీయహాని గురించి వినియోగదారుడు ప్రశ్నిస్తే ఆ సంభాషణ సంస్థలోని ఉద్యోగుల పరిశీలనకు వెళ్తుంది. తల్లిదండ్రుల అకౌంట్‌తో టీనేజ్ అకౌంట్ అనుసంధానమై ఉంటే , అవసరమైనప్పుడు తల్లిదండ్రులకు కూడా ఆ సమాచారం అందుతుంది. అయితే ఇలాంటి భద్రతా ఫీచర్లు మాత్రమే సమస్యను పూర్తిగా పరిష్కరించలేవు. టీనేజర్లు ఎఐ చాట్‌బాట్లను సాంగత్యం, భావోద్వేగ మద్దతుగల స్నేహితులుగా భావిస్తున్నారు. ఒంటరితనం తగ్గించుకోవడం కోసం వీటిపై పూర్తిగా ఆధారపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో సాంకేతిక పరిమితులతోపాటు తల్లిదండ్రుల పర్యవేక్షణ, మానవ సంబంధాలు అవసరమవుతాయి.

## ఫార్మా రాజధానిగా హైదరాబాద్

### బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ ఎమ్‌డి

**హైదరాబాద్ :**

భారత ఫార్మా రంగ రాజధానిగా హైదరాబాద్ నిలిచిందని ప్రముఖ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ సంస్థ బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) ఇండియా ఎమ్‌డి వికాశ్ అగర్వాల్ అన్నారు. హైదరాబాద్‌లో నూతన కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వినియోగదారుల పరిధి పెరుగుతున్న నేపథ్యంలో బిసిజి తన సేవలను పలు నగరాలకు విస్తరిస్తోందని, ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై తర్వాత ఇప్పుడు హైదరాబాద్‌లో కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. ఫార్మా ఉత్పత్తులలో మూడింటిలో ఒక వంతు, ఎగుమతులలో ఐదింటిలో ఒక్క వాటా కలిగి ఉందన్నారు. తెలంగాణ జిఎస్‌డిపిలో తయారీ రంగం 19.5 శాతం వాటా కలిగి ఉందన్నారు. ఇది జాతీయ సగటు 17.7 శాతం కంటే ఎక్కువన్నారు.

## నెలఖారు కల్లా దేశ వ్యాప్తంగా బిఎస్‌ఎన్‌ఎల్ 4జి సేవలు

సిఎండి రాబర్ట్ జె రవి వెల్లడి

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ టెలికం కంపెనీ బిఎస్‌ఎన్‌ఎల్ విస్తరణలో దూకుడుగా వ్యవహారిస్తోంది. వినియోగదారులకు మెరుగైన నెట్‌వర్క్ అందించడానికి వేగంగా చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుత సెప్టెంబర్ నెలాఖరు కల్లా దేశ వ్యాప్తంగా 4జిని పూర్తిగా అమలు చేసి, తమ వినియోగదారులందరికీ అప్‌గ్రేడ్ చేసిన నెట్‌వర్క్‌ను అందజేయనున్నామని బిఎస్‌ఎన్‌ఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ రాబర్ట్ జె రవి తెలిపారు. "సెప్టెంబర్ 27న దేశవ్యాప్తంగా 4జి స్వదేశీ సాంకేతికతను ప్రారంభిస్తున్నాము" అని రవి భారత్ డిజిటల్ ఇన్‌ఫ్రా సమ్మిట్ 2025లో వెల్లడించారు. ఆగస్టు 15న ఢిల్లీలో 4జి సేవలను అందుబాటులోకి తెచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సేవల కోసం ఇప్పటివరకు ఒక లక్ష మొబైల్ టవర్లను ఏర్పాటు, అప్‌గ్రేడ్ చేసింది. తన నెట్‌వర్క్ సామర్థ్యాన్ని మరింత పెంచి 5జి సేవలను అందించడానికి రూ.47,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. బిఎస్‌ఎన్‌ఎల్ 2024 జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.280 కోట్లు, అక్టోబర్ డిసెంబర్ త్రమైఆసికంలో రూ.280 కోట్ల నికర లాభాలను సాధించింది.

# పని ఎక్కువ.. పైసలు తక్కువ

### పండుగ రోజుల్లో గిగ్ వర్కర్లపై భారం పని గంటల పెంపు

**న్యూఢిల్లీ :**

ఇ-కామర్స్, డెలివరీ వేదికల్లో పని చేసే గిగ్ వర్కర్ల జీవితాలు చాలా దుర్భరంగా ఉన్నాయి. దసరా, దీపావళి పండగల సందర్భంగా ఆన్‌లైన్ విక్రయాలు, సరఫరాలు చాలా పెరిగాయి. ఒకప్పుడు పండుగ రోజుల్లో డెలివరీ వర్కర్లకు తక్కువ గంటల పని, స్థిరమైన ఆదాయాన్ని అందించే అవకాశంగా ఉండేవి. కానీ ఇప్పుడు అవి అత్యంత బిజీగా, ఒత్తిడితో కూడిన పరిస్థితులుగా మారాయి. మూడు సంవత్సరాల క్రితం, డెలివరీ వర్కర్లు ఒక రోజులో సుమారు 20 ఆర్డర్లతో రూ.600-800 సంపాదించగలిగేవారు. ఈ ఏడాది చాలామంది 14-15 గంటలు పనిచేసి, దాదాపు రెట్టింపు ఆర్డర్లను పూర్తి చేసినప్పటికీ, దాదాపు అదే మొత్తాన్ని మాత్రమే సంపాదిస్తున్నారు.దేశంలో 2020-21 నాటికి 77 లక్షల మంది గిగ్ వర్కర్లు పని చేస్తున్నారని నీతి ఆయోగ్ వెల్లడించింది. ఇది గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25 నాటికి 1.2 కోట్లకు చేరారని అంచనా. 2029-30 నాటికి 2.35 కోట్లకు చేరొచ్చని తెలిపింది.

ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు
ఆర్థిక భద్రత లేకపోవడం ప్రధాన ఆందోళనగా ఉంది.
ప్రావిడెంట్ ఫండ్ వంటి దీర్ఘకాలిక ప్రయోజనాలు లేకపోవడం.
శాశ్వత ఉద్యోగ అవకాశాలు తక్కువ.
రిఫెరల్ బోనసలు, అధిక గంటల వేతనాల్లో అసమానతలు.
పరిమితంగా సెలవులు.

ప్రస్తుత పండుగ సీజన్‌లో వివిధ ప్లాట్‌ఫారమ్‌లు 2.50 లక్షల మంది కంటే ఎక్కువ సీజనల్ వర్కర్లను నియమించుకున్నాయని అంచనా. ఈ సంఖ్య గత సంవత్సరం కంటే 20-25 శాతం ఎక్కువ. కంపెనీలు ఈ పెరుగుదలను సంబరంగా జరుపుకుంటున్నప్పటికీ, వర్కర్లు మాత్రం ఆర్డర్‌కు తగ్గిన చెల్లింపులు లేకపోవడంతో పాటుగా పెరిగిన పని భారాన్ని సతమతవుతోన్నారు. ఉద్యోగ నియామకాలకు కంపెనీలకు సాయం చేసే స్టాఫింగ్ సంస్థల డేటా ప్రకారం.. పండుగ వారాల్లో గిగ్ వర్కర్లు సాధారణ రోజులతో పోలిస్తే 60-80 శాతం ఎక్కువ ఆర్డర్లను డెలివరీ చేస్తారు. మరోవైపు గత సంవత్సరంతో పోలిస్తే ఆర్డర్‌కు చెల్లించే మొత్తం 25 శాతం వరకు తగ్గిందని ఆ రంగంలో పని చేసే వారు గగ్గోలు పెడుతున్నారు. బయట ఉపాది లేక ఈ రంగంపైన ఆధారపడే గిగ్‌వర్కర్లు పెరగడంతో కంపెనీలు అదను చూసి ఆర్డర్‌కు చెల్లించే ర్రేట్లను మరింత తగ్గించాయి.సాధారణ రోజుల్లో గిగ్ వర్కర్లు 12-18 ఆర్డర్లను కలిగి ఉంటే.. పండుగ సీజన్‌లో ఇది 22-32కు చేరిందని అడెకో ఇండియా డైరెక్టర్, జనరల్ స్టాఫింగ్ హెడ్ దీపేష్ గుప్తా తెలిపారు. క్విక్ కామర్స్‌లో ఆర్డర్‌కు చెల్లించే రేట్లు గణనీయంగా తగ్గాయన్నారు. 2024లో రూ.34 నుండి రూ.42 వరకు ఉన్న చెల్లింపులు 2025లో రూ.22-30కి తగ్గాయని గుప్తా తెలిపారు. కొన్ని ప్లాట్‌ఫారమ్‌లు ఒక్కో డెలివరీకి రూ.15-25 మాత్రమే చెల్లిస్తున్నాయన్నారు. పీక్ అవర్స్‌లో రూ.13-15 సర్జ్ బోనస్‌లు అందిస్తున్నాయన్నారు. కానీ భారీ ట్రాఫిక్ కారణంగా వర్కర్లు పూర్తి చేయగల ఆర్డర్ల సంఖ్య తగ్గడంతో ఈ ప్రయోజనాలతో పెద్ద ప్రయోజనం లేదని అంటున్నారు.పని గంటలపై ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని టీమ్‌లీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణియన్ అనంత నారాయణన్ పేర్కొన్నారు. సాధారణంగా 8-10 గంటలతో పోల్చితే పండుగ సీజన్‌లో షిఫ్ట్‌లు 12-14 గంటలకు పెరిగాయన్నారు. తక్కువ చెల్లింపు, అధిక పని గంటలు గిగ్ వర్కర్లను ఆందోళన గురి చేస్తోన్నాయన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

## వరసగా ఐదోరోజూ నష్టాల్లోనే..

**ముంబయి:**

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఐదోరోజూ గరువారం కూడా నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ 25వేల దిగువకు చేరింది. గురువారం నిఫ్టీ 166.05 పాయింట్ల నష్టంతో 24,890.85 వద్ద ముగిసింది. అలాగే సెన్సెక్స్ ఉదయం 81,574.31 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,715.63) నష్టాల్లో ప్రారంభమైంది. ప్రారంభంలో కాసేపు లాభాల్లోకి వచ్చినా రోజంతా నష్టాల్లోనే కదలాడింది. చివరికి 555.95 పాయింట్ల నష్టంతో 81,159.68 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో బిఇఎల్, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు మినహా మిగిలిన షేర్లు నష్టాలు చవిచూశాయి. ట్రెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఆసియా మార్కెట్‌ల్లో జపాన్ మినహా మిగిలిన మార్కెట్‌లు నష్టాల్లో ముగిశాయి. యూరోపియన్ మార్కెట్‌లు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 69 డాలర్లు, బంగారం ఔన్సు 3758 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మదుపర్ల సంపదగా భావించే బిఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.3 లక్షల కోట్లు క్షీణించి రూ.457.4 లక్షల కోట్లకు చేరింది. విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు, హెచ్-1బీ వీసా రుసుము పెంపు, ట్రంప్ సుంకాలు వంటి ఆందోళనల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలూ ప్రభావం చూపాయి.



# శివ కుమార్ హత్య కేసులో 23 మంది అరెస్ట్

## 9 బైకులు, 20 సెల్‌ఫోన్లు, కర్ర, చేతి కడియం స్వాధీనం

### మరో నలుగురు నిందితులు పరారీలో..

### గ్యాంగులపై కఠిన చర్యలు తప్పవన్న పోలీసులు

**మణుగూరు, ఆగస్టు 31 (అన్వేషనేత్రం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



మణుగూరు నేతాజీ గ్రౌండ్‌లో జరిగిన సింహాద్రి శివకుమార్ ఏ శివ హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. కేసులో మొత్తం 27 మంది నిందితులను గుర్తించిన పోలీసులు, వారిలో 23 మందిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

పోలీసుల వివరాల ప్రకారం.. మణుగూరు గాంధీబొమ్మ సెంటర్‌కు చెందిన సింహాద్రి శివకుమార్ ఏ శివ గత నాలుగేళ్లుగా హైదరాబాద్‌లో ఇంటీరియర్ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. మణుగూరుకు చెందిన కొందరు యువకులు అతని వద్ద పనిచేస్తున్నారు. ఈ క్రమంలో సతీష్‌తో లోకేష్‌కు గతంలో జరిగిన గొడవలో శివ జోక్యం చేసుకుని గొడవను ఆపినట్లు మృతుడి తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనను మనసులో పెట్టుకున్న కొందరు వ్యక్తులు శివ, సతీష్‌లను ఫోన్‌లో బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆగస్టు 26న కూడా ఫోన్‌లో బెదిరింపులు కొనసాగినట్లు తెలిపారు. అనంతరం ఆగస్టు 27న హైదరాబాద్ నుంచి మణుగూరుకు వచ్చిన శివ, తన స్నేహితుడు ఉదయ్‌కుమార్‌తో కలిసి నేతాజీ గ్రౌండ్‌కు వెళ్లగా, అప్పటికే అక్కడ ఉన్న పలువురు వ్యక్తులు పథకం ప్రకారం అతనిపై మూకుమ్మడిగా దాడి చేసి హత్య చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ ఫిర్యాదు మేరకు మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 309/2026, బీఎన్ఎస్ సెక్షన్లు 189(2), 103(2), 109(1), 351(3), 61(2) రీడ్ విత్ 190 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

23 మంది అరెస్ట్

దర్యాప్తులో భాగంగా పోలీసులు మొత్తం 27 మంది నిందితులను గుర్తించారు. వారిలో 23 మందిని అరెస్ట్ చేసి వారి నుంచి 9 ద్విచక్ర వాహనాలు, 20 సెల్‌ఫోన్లు, ఒక కర్ర, ఒక చేతి కడియం స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. మరో నలుగురి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అరెస్టయిన వారిలో జెట్‌పట్ రమ్యాకాంత్ ఏ రమ్మీ ఏ జెట్టి, కందుల దినేష్, చెన్నబోయిన భరత్ ఏ సీహెచ్, తోలేం జంపయ్య ఏ పండు, రాయల వినయ్, మహమ్మద్ సాదిక్, నెట్టెం వరప్రసాద్, గనిబోయిన సాత్విక్ ఏ చింటూ, గుగులోత్ రమేష్ ఏ గోబి, కాంద్రు గణేష్, నక్క రాజా ఏ విక్కీ, కంగాల సాయి జగన్ ఏ జగన్, ఎదలపల్లి నాగేంద్రబాబు ఏ కన్ని, కొమెర చంటి, ఏనిక దినేష్, ఏ శివ, కొమరం హరీష్ ఏ డాన్, ఇర్ప శ్రావణ్, కలబోయిన మల్లేష్, దేవుళ్ల దుర్గా ప్రసాద్, అక్కిరెడ్డి అభినయ్‌రెడ్డి ఏ అభి, సోయం నరసింహారావు ఏ రేకుల్, ఈర్ల లోకేశ్వర్ ఏ లోకేష్ ఉన్నారు.

గత కేసులు ఉన్న వారూ అరెస్ట్

అరెస్టయిన నిందితుల్లో కొందరిపై గతంలోనూ మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. జెట్‌పట్ రమ్యాకాంత్‌పై పేకాట కేసు, చెన్నబోయిన భరత్‌పై రెండు కొట్లాట కేసులు, కందుల దినేష్‌పై రెండు కొట్లాట కేసులు, గనిబోయిన సాత్విక్‌పై డెకాయిటీ కేసు, గుగులోత్ రమేష్‌పై పేకాట కేసు, కాంద్రు గణేష్‌పై రెండు పోక్సో కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

గ్యాంగులపై పోలీసుల హెచ్చరిక

మణుగూరులో ఎవరైనా ఏ పేరుతోనైనా గ్యాంగులు ఏర్పాటు చేసి సెటిల్‌మెంట్లు చేస్తూ, అల్లర్లు సృష్టిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిని గుర్తించి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి గ్రూపులు, గ్యాంగుల సమాచారం ప్రజలకు తెలిసినట్లయితే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.

# మాజీ సీఎం పై విరుచుకుపడ్డ చామల

వెయ్యి రోజుల ప్రజా పాలనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి చామల కిరణ్‌కుమార్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా వివరించాలని



పార్టీ శ్రేణులకు పిలుపు

బీఆర్ఎస్ చేపట్టిన వారం రోజుల కార్యక్రమాలకు ధీటుగా కాంగ్రెస్ శ్రేణులు సమాధానం ఇవ్వాలి

ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన

తొమ్మిదిన్నరేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు

కేసీఆర్‌పై చామల కిరణ్‌కుమార్ రెడ్డి తీవ్ర విమర్శలు

ముఖ్యమంత్రిగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపణ

వెయ్యి రోజులుగా అసెంబ్లీ చర్చల్లో పాల్గొనలేదు ప్రధాన ప్రతిపక్ష నేత హోదాపై విమర్శలుకెసిఆర్ దళితుడిని సీఎం చేస్తానని చెప్పి మాట తప్పారుబీఆర్ఎస్ శాసనసభా పక్ష నేత పదవి నుంచి కేసీఆర్ తప్పుకుని దళిత ఎమ్మెల్యేకు అవకాశం ఇవ్వాలని డిమాండ్...దళితుడికి ప్రతిపక్ష నేత పదవి ఇస్తేనే కాంగ్రెస్ పాలనపై మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్‌కు ఉంటుందని వ్యాఖ్య...

# ఆదివాసి గ్రామంలో అఖండ యూనివర్సల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ





**మణుగూరు ఆగస్టు 31 (అన్వేషనేత్రం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

పినపాక మండలం ఉప్పాక గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రగుంట ఆదివాసి గ్రామంలో అఖండ యూనివర్సల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఆదివాసి పిల్లలకు భోజనాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కట్ల నరేష్ మాట్లాడుతూ, ఆదివాసి ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్య, ఆరోగ్యం, ఆహార భద్రత వంటి అంశాలపై మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వెంకటేష్, గణేష్, ఈశ్వరయ్య, గ్రామ పెద్దలు బాడిషా, చందు, సోయ నాగేశ్వరరావు తదితరులు పాల్గొని పిల్లలకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.గ్రామస్థులు ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరారు.

# కళాభారతి ఆడిటోరియం నిర్మాణం ఎప్పుడో?

**రూ.90.61 కోట్ల నిధులు మంజూరైనా ముందుకు సాగని పనులు..**


**నిర్ణయించిన స్థలంలోనే నిర్మాణం చేపట్టాలి: కళాకారులు,కవులు, సాహితీవేత్తలు విజ్ఞప్తి**

**నల్లగొండ,ఆగష్టు 31 (అన్వేషనేత్రం ప్రతినిధి):**



చారిత్రక, రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక, రంగస్థల కళలకు విశిష్ట గుర్తింపు పొందిన నల్లగొండ పట్టణంలో కళాభారతి ఆడిటోరియం నిర్మాణం చేపట్టాలని కళాకారులు, కవులు, సాహితీవేత్తలు కోరుతున్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కవులు, రచయితలు, రంగస్థల కళాకారులు, చిత్రకారులకు నల్లగొండ పుట్టినిల్లు కాగా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు తగిన స్థాయిలో ఆడిటోరియం లేకపోవడం విచారకరమని పేర్కొంటున్నారు. పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని గడియారం సెంటర్‌లోని స్థలంలో కళాభారతి ఆడిటోరియం నిర్మాణానికి గతంలో స్థలం నిర్ణయించి శంకుస్థాపన చేశారు. నిర్మాణం కోసం నిధులు కూడా కేటాయించినప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. నల్లగొండ పర్యటనకు వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పట్టణ అభివృద్ధిలో భాగంగా ఐబీ, రహదారులు-భవనాల శాఖ కార్యాలయ స్థలాలను పరిశీలించి, అక్కడే కళాభారతి ఆడిటోరియం నిర్మించాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద రూ.90.61 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి జీవో ఆర్‌టీ నంబర్ 244ను 2022 ఆగస్టు 10న జారీ చేసింది. అనంతరం అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావు ఆ స్థలంలో శంకుస్థాపన చేశారు. నిధులు మంజూరై, శంకుస్థాపన జరిగినా ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో కళాకారులు, సాహితీవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నల్లగొండ జిల్లా, పట్టణంలో ఎంతోమంది కళాకారులు, కవులు, రచయితలు, రంగస్థల కళాకారులు ఉన్న నేపథ్యంలో కళాభారతి ఆడిటోరియం నిర్మాణం సాంస్కృతిక రంగానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు. భవిష్యత్ తరాలకు సైతం ఉపయోగపడేలా ఆధునిక వసతులతో ఆడిటోరియం నిర్మించాలనే ఉద్దేశంతో గతంలో నిర్ణయం తీసుకున్నారని గుర్తుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో నిర్ణయించిన స్థలంలోనే కళాభారతి ఆడిటోరియం నిర్మాణానికి చర్యలు చేపట్టాలని, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి పనులను త్వరితగతిన ప్రారంభించేలా చూడాలని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బక్క పిచ్చయ్య, పున్న అంజయ్య, ఎంఎల్ నరసింహారావు, బండారు శంకర్, పోశం రఘుపతి, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో ప్రజా పాలనకు వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా హైదరాబాద్‌లో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు విలేకరుల సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో వెయ్యి రోజులు పూర్తి చేసుకోవడం, తెలంగాణ సంక్షేమ తెలంగాణగా విరాజిల్లడం చాలా సంతోషదాయకం అని అన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఆ విధ్వంసక పాలనకు ముగింపు పలికి రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన ఏర్పడిందని తెలిపారు.గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు "తెలంగాణ రైజింగ్ – తెలంగాణ రైసింగ్" నినాదంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేసిన ఘనత శ్రీమతి సోనియా గాంధీ గారికే దక్కుతుందని పేర్కొన్నారు.పాలన తొలి రోజు నుంచే ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ దేనని అన్నారు. పేదల గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు."వారి పదేళ్ల పాలన విధ్వంసక పాలన అయితే... మాది వికాసమైన ప్రజా పాలన" అని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.గత పదేళ్ల పాలనలో అనేక అక్రమాలు, దౌర్జన్యాలు జరిగాయని విమర్శించారు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసం సాధించుకున్న తెలంగాణలో గత ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. ముఖ్యంగా నీటి విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు.ఎన్నికల్లో ప్రజల తీర్పును గౌరవించాలనే కనీస సోయి కూడా బీఆర్ఎస్ నాయకులకు లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ వైపు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ఎంపీ ఎన్నికలతో పాటు జూబ్లీహిల్స్, కంటోన్మెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఎదురైన పరిస్థితులను గుర్తు చేసుకోవాలని అన్నారు.2019లో జరిగిన హాజీపూర్ ఘటన, అబ్దుల్లాపూర్‌మెట్ ఘటనలను ప్రస్తావిస్తూ గత పాలనలో శాంతిభద్రతల పరిస్థితిపై ప్రశ్నలు లేవనెత్తారు.తెలంగాణ వస్తే దళితుడే ముఖ్యమంత్రి అని, గెలిచిన తర్వాత దళితులకు మూడు ఎకరాల భూమి అని హామీలు ఇచ్చారని, ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. ఒక్క ఊరిలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు. కేసీఆర్ గారు అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం లేదని, కాబట్టి ప్రతిపక్ష నేత బాధ్యతను ఒక దళిత నాయకుడికి అప్పగించాలని తాను సూచిస్తున్నానని అన్నారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు బాధ్యతాయుతమైన నాయకుడిగా మాట్లాడాలని, ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు గత పాలనలో జరిగిన అంశాలను గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, తెలంగాణ ప్రయోజనాలే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ వేముల వీరేశం స్పష్టం చేశారు.

# మంత్రి క్యాంపు కార్యాలయంపై దాడి.. కాంగ్రెస్ నేతల తీవ్ర ఆగ్రహం

**పీడీ చట్టం కింద కేసు నమోదు చేయాలి.. భౌతిక దాడులను సహించేది లేదని హెచ్చరిక**

**నల్గొండ,ఆగస్టు 31 (అన్వేషనేత్రం ప్రతినిధి):**






నల్గొండ శ్రీనగర్ కాలనీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంపై బీజేపీ నాయకులు దాడికి పాల్పడటాన్ని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు తీవ్రంగా ఖండించారు. మంత్రి క్యాంపు కార్యాలయంపై దాడి చేయడం అంటే ప్రజలపై దాడి చేయడమేనని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డిపై పీడీ చట్టం కింద కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో పరిష్కరించుకోవాల్సింది పోయి భౌతిక దాడులకు పాల్పడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. ప్రజా ప్రతినిధుల కార్యాలయాలపై దాడులు చేయడం ద్వారా ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఇకపై ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని బీజేపీ నాయకులను తీవ్రంగా హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



నా అభిమాన హీరో విజయ్ దళపతి తమిళనాడు సీఎం గారిని ఈరోజు మా బాస్ భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్రీ గౌరవ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు కలవడం జరిగింది







సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షులు శ్రీ దీపక్ జాన్ అన్న గారి సూచన మేరకు నేను ఎర్ర కృష్ణ కుమార్ అబ్జర్వర్ సర్ ఫేస్ -ఈరోజు సికింద్రాబాద్ నియోజకవర్గం లోని బౌద్ధ నగర్ డివిజన్లో కంటెస్టెడ్ కార్పొరేటర్ అనిల్ కుమార్, వాజిద్ భాయ్, ఎస్సీ సెల్ సికింద్రాబాద్ చైర్మన్ రాజేందర్, వాళ్లతో కలిసి డివిజన్లో పర్యటించాము సర్ ఫేస్ -2 సంబంధించి బిఎల్వోలు నోటీసులు సర్వే చేస్తుండగా వారితోపాటు బిఎల్ఎ లు కూడా ఉన్నారు డివిజన్లోని 34 బూతులు తిరిగి బిఎల్వోలు ఎలా నోటీసులు సర్వ్ చేస్తున్నారో పరిశీలించాము తర్వాత నియోజకవర్గం ఇన్చార్జ్ శ్రీ ఆడమ్ సంతోష్ అన్న గారిని కలిసి సర్ ఫేస్ -2 గురించి మాట్లాడడం జరిగింది.

# అర్వపల్లిలో కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం







**నల్లగొండ /అర్వపల్లి, ఆగష్టు 31 ( అన్వేషనేత్రం ప్రతినిధి):**

సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి గ్రామ కేంద్రంలో ఏర్పాటు చేసిన జాజిరెడ్డిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సోమవారం తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన ముఖ్య నేతలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలపై నాయకులు మాట్లాడారు. కార్యాలయం ప్రారంభంతో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ధర్మారం గ్రామంలో నూతన పాఠశాల నిర్మాణ పనుల పరిశీలన





తుంగతుర్తి నియోజకవర్గంలోని ధర్మారం గ్రామంలో పాత పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండటంతో, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు నూతన పాఠశాల భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈరోజు నూతన పాఠశాల భవన నిర్మాణ పనులను తుంగతుర్తి శాసనసభ్యులు శ్రీ మందుల సామేలు గారు పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నూతన పాఠశాల భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని వీ=ా మరియు సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే గారు మాట్లాడారు. "విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యం

శ్రీ మందుల సామేలు గారు

తుంగతుర్తి శాసనసభ్యులు

## బి.ఆర్.యస్ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్ కుమారుని రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న ూ.ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్????





చహైదరాబాద్, పరిణయ కన్వెన్షన్ హాల్

బి.ఆర్.యస్ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్ కుమారుడు చి"సాయిరామ్ యాదవ్ -మౌనిక గార్ల రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని

చమిర్యాలగూడ, శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్

పల్లెబోయిన సైదులు యాదవ్ గారి కుమార్తె చి"జ్యోష్న -సాయి కుమార్ యాదవ్ వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ూ.ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ గారు

# బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా కంబాలపల్లి సతీష్‌కుమార్ యాదవ్

**నల్లగొండ,ఆగష్టు 31( అన్వేషనేత్రం ప్రతినిధి):**

భారతీయ జనతా పార్టీ యువజన విభాగం (బీజేవైఎం) నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా కంబాలపల్లి సతీష్‌కుమార్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సతీష్‌కుమార్ యాదవ్‌ను జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ పార్టీకి అనుబంధంగా యువతను సమన్వయం చేస్తూ, జిల్లాలో బీజేవైఎంను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సతీష్‌కుమార్ యాదవ్ ఎన్నిక పట్ల బీజేపీ నాయకులు, బీజేవైఎం కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. నూతన జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై



సతీష్‌కుమార్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరెల్లి చంద్రశేఖర్, గోలి మధుసూదన్‌రెడ్డి, మాధగోని శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, యువత పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి.....






మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, రైతులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరారు. ?ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పూర్తయినప్పటికీ బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర వాటాలను సమన్వయం చేసేందుకు ఏదైనా ఒక శాఖ ద్వారా త్వరితగతిన నిధులు విడుదల అయ్యేలా చూడాలని కోరారు.ా3 కేటగిరీ కింద ఇళ్లు మంజూరై, బేస్‌మెంట్ స్థాయి వరకు నిర్మాణాలు పూర్తయినప్పటికీ బిల్లు మంజూరు కావడం లేదని స్పష్టం చేశారు. ఎండి గారి అప్రూవల్ లేకపోవడం వల్లే బిల్లులు ఆగిపోతున్నాయని తెలుస్తోందని, వెంటనే ఈ సమస్యను పరిష్కరించి బిల్లులు క్లియర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు నిర్మాణాలు పూర్తయిన ఇళ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను తక్షణమే లబ్ధిదారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి సంబందించి ఇసుక మట్టి తరలింపులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక, మట్టి తరలింపుకు ప్రత్యేక అనుమతులు ఇవ్వాలని కోరారు. 22-ూ నిషేధిత భూముల జాబితాకు సంబంధించి ప్రజల నుండి వస్తున్న వినతులు, ఫిర్యాదులపై కలెక్టర్లు వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు. సాధాబైనమా కింద ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే 2లక్షల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని త్వరితగతిన సాధాబైనమా దరఖాస్తులు పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని తెలిపారు. దేవాదుల, ఎస్సారెస్పీ కాలువల నిర్మాణానికి రైతుల నుండి సేకరించిన భూములలో 5ఎకరాల భూమిలో 10గుంటలు కాలువ నిర్మాణానికి తీసుకుంటే మొత్తం 5ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చారని దీనివల్ల అనేక మంది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. దేవునూరు ఇనుపరాతి గుట్టలకు అనుకోని ఉన్న పట్టా రైతులకు అటవీ శాఖ మధ్య నెలకొన్న భూ సమస్యను ఇప్పటికే చాలా సార్లు ప్రభుత్వం దృష్టికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి పెండింగ్ లోనే ఉందని కావున పట్టా రైతుల భూ సమస్య పరిష్కారానికి మంత్రి గారు ప్రత్యేక చొరవతో చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ఇళ్ల పట్టాల పంపిణీ కోసం సేకరించిన భూమిలో ఇళ్ల పట్టాలు పంపిణి చేయగా ఇంకా మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిని వెంటనే గుర్తించి ఇళ్ల స్థలాల కోసం కేటాయించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని తెలిపారు. సమస్యలన్నింటినీ సంబంధిత శాఖల అధికారులు యుద్ధప్రాతిపదికన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు కోరారు.

# ఔదార్యం చాటుకొని మరో నిండు ప్రాణాన్ని కాపాడిన డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ గారు....

జర్పుల ధర్మ తమ కుటుంబ సభ్యులు తో దేవుధారి కుంట గ్రామం నుండి అచ్చంపేట కు వెళు న్న సమయంలో దేవుదారి కుంట గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ దీఊనివ ను డీ కొట్టగా దీఊనివ మీద ఉన్న ధర్మ తో పాటు తమ ముగ్గురు కూతుర్లు కు కాళ్లు ఎముకలు విరిగి పోవడం జరిగినది. తండ్రి తో పాటు ముగ్గురు కూతుర్లు పరిస్థితి విషమంగా ఉన్నది , ధర్మ అనే వ్యక్తి అచ్చంపేట అడ్డ మీద రోజు వారి కూలి పనులు చేస్తుంటారు ... ఈ విషయం తెలుసుకొని ాదీ ఛీుస్త్రుతీ పవన్ సాయి హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ సార్ గారిని సంప్రదించగా,మీ ప్రాణానికి నాది హామీ ఇచ్చారు..

" వార్డు సభ్యుల ఫోరం " తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు

కొర్ర కిషన్ నాయక్

గారు

ఫోన్ కాల్ చేసి సహాయం కోరగా వెంటనే నా హాస్పిటల్ కి పంపించు అని చెప్పి ధర్మ కుటుంబానికి మానవత్వం చాటుకున్న ...

డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ సార్ గారికి ఆ కుటుంబం తరుపున మరియు వార్డు సభ్యుల ఫోరం తెలంగాణ రాష్ట్ర కమిటీ తరుపున ప్రత్యేక మైన ధన్యవాదములు .. తెలియజేసిన .....

" వార్డు సభ్యుల ఫోరం "

తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు

కొర్ర కిషన్ నాయక్ మరియు కుటుంబ సభ్యులు... ఇలాంటి ఎంతో మంది నిండు ప్రాణాలను కాపాడుతున్న

ప్రముఖ సుప్రసిద్ధ వైద్యులు డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్

పవన్ సాయి హాస్పిటల్

గారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు... శ్రీనన్న మీరు దేవుడు అన్న...





## దూరాన్ని దగ్గర చేస్తూ




ఆడబిడ్డలకు తోడుగా నిలుస్తున్న ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం.. మన గృహ జ్యోతి.మన ప్రజా ప్రభుత్వం.. మహిళ అభ్యున్నత కోసం అనుక్షణం మన ప్రభుత్వం ముందువుంటుంది..??.
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్.

# పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు రూ.1.05 కోట్ల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు..





పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 262 మంది లబ్ధిదారులకు రూ.1,05,54,100 (ఒక కోటి ఐదు లక్షల యాభై నాలుగు వేల వంద రూపాయలు) విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య చికిత్స కోసం అప్పుల పాలవకుండా ఆదుకోవడమే ముఖ్యమంత్రి సహాయనిధి ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఖరీదైన వైద్య చికిత్స అవసరమైన కుటుంబాలకు ఈ పథకం గొప్ప భరోసాగా నిలుస్తోందని, ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి ప్రభుత్వ పథకం చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని, అర్హులైన ప్రతి బాధితుడికి సీఎం సహాయనిధి అందేలా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా ప్రత్యేకంగా దరఖాస్తులను పరిశీలించి వేగంగా మంజూరు చేయిస్తున్నామని వివరించారు. చికిత్స ఖర్చులతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అనేక కుటుంబాలకు ఈ చెక్కులు అందడం ద్వారా ఎంతో ఊరట లభించిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచి దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి సహాయం అందేలా తమ కార్యాలయం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని వారు హామీ ఇచ్చారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమ కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో తోడ్పాటు అందిందని ఆనందం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్షులు, వివిధ గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ మండలాల నుంచి వచ్చిన లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 16న సీఎం కు కృతజ్ఞత సభ: డాక్టర్ పిడమర్తి రవి

### ముఖ్యమంత్రికి ఓయూలో పాలాభిషేకం



తెలంగాణ ఉద్యమకారులకు 250 గజం స్థలం, గుర్తింపు కార్డు, బస్సు పాస్, ఇస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతూ సెప్టెంబర్ 16న సీఎంకు కృతజ్ఞత సభ నిర్వహిస్తామని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి తెలిపారు. ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం నిర్వహించిన అనంతరం డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు గౌరవం దక్కలేదని ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల కోసం ప్రత్యేక కమిటీ వేసి అనంతరం కేకే కమిటీ ఇచ్చిన నివేదికను ఆధారంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు 250 గజాల స్థలం గుర్తింపు కార్డు బస్ పాస్ ఇస్తానని ప్రకటించడం శుభ పరిణామం అని సెప్టెంబర్ 16న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు కృతజ్ఞత సభ నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి రహీం, కన్వీనర్ చందర్ నాయక్, దీూఖీ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, గడ్డ యాదయ్య, కందుల శ్రీను,అందే కృష్ణ, అంజి, నక్క మహేష్, దర్శనం జాన్, మొగిలిగిద్ద ప్రసాద్, దేవరకొండ నరేష్, కల్వకుర్తి శ్రీశైలం, మీసాల మహేష్, ). ప్రశాంత్,శ్రీనివాస్, బొమ్మరిల్లు స్టాలిన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# అమీర్ అలీ ఫౌండేషన్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించినాూ.ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్?







నాగార్జునసాగర్ నియోజకవర్గం

హాలియా పట్టణంలోని శ్లోక స్కూల్ లో ఆదివారం నాడు అమీర్ అలీ ఫౌండేషన్ వారు తమ సమాజ సేవలో భాగస్వామ్యం అయిన వారికి ఆవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించినారు అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని అమీర్ అలీ ఫౌండేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి కొనియాడారు వారు ఇంకా మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మజార్, మాజీ కో ఆప్షన్ మెంబర్ అన్వర్, జననేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అలీ షేక్, అక్షర కిరణం మానసిక వికలాంగుల అనాధశ్రమ వ్యవస్థాపకులు మేదరి కిరణ్, యాక్టర్ మూస అలీ ఖాన్, కమ్మపల ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీలీల రెడ్డి, గడ్డం రమణయ్య మరియు అమీర్ అలీ ఫౌండేషన్ సభ్యులు, పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు






## అన్ని డివిజన్ల అభివృద్ధే లక్ష్యం

### నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్

### మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి

**నల్లగొండ,ఆగష్టు 31 (అన్వేషనేత్రం ప్రతినిధి):**



నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అన్ని డివిజన్లను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం నిర్వహించిన కార్పొరేషన్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలని, అనంతరం పార్టీలకు అతీతంగా అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఏ డివిజన్‌పైనా వివక్ష చూపడం లేదని, అన్ని డివిజన్లను సమానంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని చెప్పారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రతిరోజూ ఒక డివిజన్‌లో పర్యటిస్తానని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, భూగర్భ మురుగు కాలువల పనులను చేపడుతున్నామని చెప్పారు. అన్ని డివిజన్లలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఏ డివిజన్‌లోనైనా సమస్యలు ఉంటే వాటిని తన దృష్టికి లేదా కార్పొరేషన్ సమావేశం దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మేయర్ స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తూ నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో పాల్గొన్నవారు డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ అమీర్, వివిధ పార్టీలకు చెందిన కార్పొరేటర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా కంబాలపల్లి సతీష్‌కుమార్ యాదవ్

**నల్లగొండ,ఆగష్టు 31( అన్వేషనేత్రం ప్రతినిధి):**




భారతీయ జనతా పార్టీ యువజన విభాగం (బీజేవైఎం) నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా కంబాలపల్లి సతీష్‌కుమార్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సతీష్‌కుమార్ యాదవ్‌ను జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ పార్టీకి అనుబంధంగా యువతను సమన్వయం చేస్తూ, జిల్లాలో బీజేవైఎంను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సతీష్‌కుమార్ యాదవ్ ఎన్నిక పట్ల బీజేపీ నాయకులు, బీజేవైఎం కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. నూతన జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై సతీష్‌కుమార్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరెల్లి చంద్రశేఖర్, గోలి మధుసూదన్‌రెడ్డి, మాధగోని శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళు ్లు, యువత పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం గారిని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ గారు

ఈ నెల 28 వ తారీకు నాడు స్వర్గస్తులైనారు ఈరోజు మాసంపల్లి లోని ప్రీతంగారి అమ్మ వసంత రాణి గారి సామాజి వద్ద నివాళు లర్పించి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పినారు వారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొడ్డు అనిల్ గారు పాల్గొన్నారు









అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట



# రెండో టెస్ట్‌లో టీమిండియాకు అనూహ్య ఫలితం

శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియాకు అనూహ్య ఫలితం ఎదురైంది. విజయం ఖాయమనుకున్న మ్యాచ్ డ్రాగా ముగిసింది. సోనాల్ దినుషా(264 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 133 నాటౌట్) అజేయ శతకంతో టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసాడు. మరోవైపు ఓటమి తప్పదనుకున్న మ్యాచ్‌లో సోనాల్ దినుషా, టెయిలెండర్ల అద్వితీయమైన బ్యాటింగ్ ప్రదర్శనతో శ్రీలంక డ్రాతో గట్టెక్కింది. దాంతో ఈ రెండు టెస్ట్‌ల సిరీస్‌ను భారత్ 1–0తో కైవసం చేసుకుంది. 229/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌ను 154 ఓవర్లలో 429/9 స్కోర్ వద్ద డ్రా చేసింది. రెండో ఇన్నింగ్స్ ఆడేందుకు తగిన ఓవర్లు లేకపోవడంతో.. శుభ్‌మన్ గిల్ షేక్ హ్యాండ్ ఇచ్చి డ్రాకు అంగీకరించాడు. సోనాల్ దినుషా అజేయ శతకంతో పాటు పసింధు సూర్యబండార(173 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 92), కామిందు మెండీస్(92 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 55), కేశర నువాంత(150 బంతుల్లో 4 ఫోర్లతో 46) విలువైన పరుగులు చేశారు. భారత బౌలర్లలో మానవ్ సుతార్(3/121), రవీంద్ర జడేజా(3/94) మూడేసి వికెట్లు తీయగా.. ప్రసిధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్, సారాన్ష్ జైన్ తలో వికెట్ తీసారు. తొలి సెషన్‌లోనే ఫలితం తేలుతుందని భారత్ భావించగా.. సోనాల్ దినుషా, కేశర నువాంత అడ్డుగోడగా నిలిచారు. భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు. 32 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసిన ఈ ఇద్దరూ.. తొలి సెషన్‌లో 100 పరుగులు జోడించారు. దాంతో శ్రీలంక 329/6 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో కేశర నువాంత ఔటవ్వడంతో ఏడో వికెట్‌కు నమోదైన 112 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే ప్రభాత్ జయసూర్య కూడా ఔటవ్వడంతో భారత శిభిరంలో ఆశలు చిగురించాయి. కానీ లాహిరు కుమారతో కలిసి సోనాల్ దినుషా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. జిడ్డుగా ఆడిన ఈ జోడీ.. భారత బౌలర్ల సహనాన్ని దెబ్బతీసింది. 383/8 స్కోర్‌తో శ్రీలంక టీ బ్రేక్‌కు వెళ్లింది.ఆఖరి సెషన్‌లోనూ ఇదే ప్రదర్శనను కొనసాగించిన శ్రీలంక 400 పరుగుల మార్క్‌ను అందుకుంది. 196 బంతుల్లో దినూషా సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 90 బంతులాడిన లాహిరు కుమారను జడేజా ఔట్ చేసినా ఫలితం లేకపోయింది. అసితా ఫెర్నాండో(0 నాటౌట్) కలిసి దినుషా మరో 10 ఓవర్లు ఆడగా.. శ్రీలంక డిక్లేర్ చేసింది.

# అఫ్గాన్‌తో టీ20 సిరీస్‌కు అభిషేక్ శర్మపై వేటు?

భారత పురుషుల క్రికెట్ జట్టు సెప్టెంబర్ 2026లో అఫ్గానిస్తాన్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్ కోసం అఫ్గానిస్తాన్ క్రికెట్ బోర్డు 15 మంది సభ్యులతో కూడిన తమ బలమైన జట్టును అధికారికంగా ప్రకటించింది. ఇందులో స్టార్ ఫాస్ట్ బౌలర్ నవీన్ ఉల్ హక్ దాదాపు రెండేళ్ల విరామం తర్వాత తిరిగి జట్టులోకి రావడం విశేషం. నవీన్ చివరిసారిగా డిసెంబర్ 2024లో అఫ్గానిస్తాన్ తరపున అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. కాగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి వచ్చే నెలలో జరగనున్న ఈ సిరీస్ కోసం భారత జట్టును త్వరలోనే ప్రకటించనుంది. ఈ మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఢిల్లీలోని ప్రసిద్ధ అరుణ్ జైట్లీ స్టేడియంలో సెప్టెంబర్ 13, 15 మరియు 17 తేదీల్లో జరగనుంది. అంతర్జాతీయ స్థాయిలో ఎంతో ప్రమాదకరమైన జట్లను సైతం ఓడించే సత్తా ఉన్న అఫ్గానిస్తాన్‌ను టీమిండియా ఏమాత్రం తేలికగా తీసుకునే పరిస్థితి లేదు. మరోవైపు, ఈ సిరీస్ భారత ఆటగాళ్లకు రాబోయే ఏషియన్ గేమ్స్ 2026 సన్నాహకాల కోసం అత్యంత కీలకమైన వేదికగా ఉపయోగపడనుంది.భారత్ గత జూలైలో జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌లో హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన మూడు మ్యాచ్‌లను క్లీన్ స్వీప్ చేసింది. అయితే అంతకుముందు ఐర్లాండ్, ఇంగ్లండ్‌లతో ఆడిన టీ20 సిరీస్‌లలో భారత్ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేక తీవ్రంగా నిరాశపరిచింది. దీంతో సెలెక్టర్లు అఫ్గానిస్తాన్‌తో పోరు కోసం పటిష్టమైన సమతూకంతో కూడిన జట్టును ఎంపిక చేయాలని భావిస్తున్నారు. గతంలో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని అందుకున్న విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ ఇటీవలి కాలంలో తీవ్ర ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. జింబాబ్వే పర్యటనతో పాటు, ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లోనూ బ్యాట్‌తో రాణించడంలో విఫలమయ్యాడు. దీంతో అఫ్గానిస్తాన్ సిరీస్ నుంచి అతడిని తప్పించినా ఆశ్చర్యపోనక్కర్లేదని తెలుస్తోంది. అభిషేక్ శర్మ స్థానంలో కేరళకు చెందిన స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ తిరిగి జట్టులోకి వచ్చే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు గెలుచుకున్న శాంసన్‌ను జింబాబ్వే సిరీస్‌కు ఎంపిక చేయకపోవడంపై అప్పట్లో తీవ్ర విమర్శలు వచ్చాయి. తాజా సిరీస్‌తో అతను మళ్లీ మెయిన్ స్క్వాడ్‌లోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. భారత్ తరఫున టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన స్టార్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ఈ సిరీస్‌కు పునరాగమనం చేయడం ఖాయం. అయితే సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌ను సెలెక్టర్లు పరిగణనలోకి తీసుకుంటారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. నవంబర్ 2022 తర్వాత భువనేశ్వర్ భారత్ తరఫున మళ్లీ మ్యాచ్ ఆడలేదు. యితే ఐపీఎల్ 2026లో ఆర్సీబీ తరఫున అద్భుత స్వింగ్ బౌలింగ్‌తో మెరిసిన భువీ, ప్రస్తుతం యూపీ టీ20 లీగ్‌లోనూ నిలకడగా వికెట్లు తీస్తూ వార్తల్లో నిలుస్తున్నాడు. దీంతో అతడిని తిరిగి జాతీయ జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. త్వరలోనే బీసీసీఐ పూర్తి జట్టు వివరాలను ప్రకటించే అవకాశం ఉంది.





# రవీంద్ర జడేజా చెత్త రికార్డ్..

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా చెత్త రికార్డ్ నమోదు చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో అతి తక్కువ కాలంలో అత్యధిక నోబాల్స్ వేసిన ఆటగాడిగా అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. 2021 నుంచి టెస్ట్‌ల్లో జడేజా 88 నోబాల్స్ వేసాడు. శ్రీలంకతో రెండో టెస్ట్‌లో జడేజా మొత్తం నాలుగు నోబాల్స్ వేసాడు. తొలి ఇన్నింగ్స్‌లో మూడు నోబాల్స్ వేసిన జడేజా.. రెండో ఇన్నింగ్స్‌లో ఒకటి వేసాడు. తొలి టెస్ట్‌లోనూ జడేజా నాలుగునో బాల్స్ వేసాడు. ఇన్నింగ్స్‌కు రెండు చొప్పున నోబాల్స్ సంధించాడు. ఇందులో ఒకటి ధనంజయ డి సిల్వాకు లైఫ్‌లైన్‌గా మారింది. దాంతో టెస్టు క్రికెట్‌లో ఒక స్పిన్నర్ అత్యధిక నో బాల్స్ వేసిన చెత్త రికార్డును జడేజా మూటగట్టుకున్నాడు. జడేజా తర్వాత రెండో స్థానంలో పాకిస్థాన్ స్పిన్నర్ నోమన్ అలీ ఉన్నాడు.రెండో టెస్ట్‌లో జడేజాతో సహా భారత బౌలర్లంతా 10 నోబాల్స్ వేసారు. అఫ్గానిస్థాన్(14) తర్వాత అత్యధిక నోబాల్స్ వేసిన జట్టుగా భారత జట్టు అప్రతిష్టను మూటగట్టుకుంది.ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలుపు ముంగిట నిలిచింది. 213 పరుగుల భారీ లోటుతో ఫాలో ఆన్ ఆడిన శ్రీలంక నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 72.4 ఓవర్లలో 6 వికెట్లకు 229 పరుగులు చేసింది.

అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# టాక్సిక్‌పై మిక్స్‌డ్ టాక్

కేజీఎఫ్ స్టార్ యశ్ హీరోగా, దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్' కు రిలీజ్‌కు ముందు భారీ అంచనాలు నెలకొనడంతో అడ్వాన్స్ బుకింగ్స్‌లో అదిరిపోయే స్పందన లభించింది. అయితే సినిమా విడుదలైన తర్వాత మాత్రం ప్రేక్షకులు, విమర్శకుల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. ప్రీమియర్ షోల నుంచే సినిమాపై డివైడ్ టాక్ మొదలైంది. అడ్వాన్స్ బుకింగ్స్ కారణంగా తొలి రోజు భారీ ఓపెనింగ్స్ నమోదైనప్పటికీ, దీర్ఘకాలంలో సినిమా బాక్సాఫీస్ వద్ద ఏ మేరకు నిలబడుతుందన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదే సమయంలో 'టాక్సిక్' తెలుగు థియేట్రికల్ హక్కులను దక్కించుకున్న ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ దిల్ రాజుకు భారీ నష్టాలు తప్పవంటూ సోషల్ మీడియాలో ప్రచారం మొదలైంది. 'టాక్సిక్' సినిమాపై ప్రారంభం నుంచే భారీ బజ్ నెలకొంది. యశ్‌కు 'కేజీఎఫ్' సిరీస్ తర్వాత దేశవ్యాప్తంగా వచ్చిన క్రేజ్, సినిమా భారీ స్థాయిలో రూపొందడం, పాన్ ఇండియా రిలీజ్ వంటి అంశాలు బిజినెస్‌పై ప్రభావం చూపాయి. ఈ సినిమాపై ఉన్న నమ్మకంతో దిల్ రాజు తెలుగు హక్కులను దక్కించుకున్నారని ప్రచారం జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్‌లోనూ సినిమాపై చిత్రబృందం చూపించిన విశ్వాసం భారీగా కనిపించింది. మ్యూజిక్ డైరెక్టర్ విశాల్ మిశ్రా ఈ సినిమా రూ.2,000 కోట్ల వసూళ్ల సామర్థ్యం ఉన్న ప్రాజెక్ట్ అని చెప్పినట్లు దిల్ రాజు ప్రస్తావించడం అప్పట్లో వైరల్ అయింది.ఆ నమ్మకంతోనే తెలుగు రాష్ట్రాల్లో 'టాక్సిక్'ను భారీ ఎత్తున థియేటర్లలో విడుదల చేశారు.

# రణబాలి రిలీజ్ అక్టోబర్16కు మార్పు

రౌడీ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'రణబాలి' పై కీలక అప్డేట్ వచ్చింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన సాంగ్, గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని క్రియేట్ చేశాయి. భారీ యాక్షన్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. ముందుగా ఈ సినిమాను సెప్టెంబర్ 11 ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేశారు. అయితే కొన్ని కారణాలతో విడుదలను వాయిదా వేశారు.తాజాగా 'రణబాలి' కొత్త రిలీజ్ డేట్‌ను చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 16న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ పవర్‌ఫుల్ లుక్‌తో కూడిన కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. పోస్టర్‌లో కనిపిస్తున్న ఇంటెన్స్ లుక్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. కొత్త రిలీజ్ డేట్ ప్రకారం దసరా సీజన్‌కు దగ్గరగా 'రణబాలి' ప్రేక్షకుల ముందుకు రానుంది. పండుగ సెలవులు, భారీ స్టార్ ఇమేజ్ ఉన్న హీరో సినిమా కావడంతో బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్‌పై మేకర్స్ భారీ ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇదే తేదీకి సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'జైలర్ 2' కూడా ప్రేక్షకుల ముందుకు రానుండటంతో ఆసక్తికరమైన బాక్సాఫీస్ క్లాష్‌కు తెరలేచింది. ఒకవైపు విజయ్ దేవరకొండకు తెలుగు రాష్ట్రాలతో పాటు నార్త్ ఇండియా, ఇతర భాషల్లోనూ మంచి మార్కెట్ ఉంది. మరోవైపు రజినీకాంత్‌కు దేశవ్యాప్తంగా భారీ ఫ్యాన్ బేస్ ఉండటంతో ఈ రెండు సినిమాల పోటీపై ఇప్పటి నుంచే చర్చ మొదలైంది. 'రణబాలి'ని సాధారణ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా కాకుండా భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. 19వ శతాబ్దం నేపథ్యంలో కథ సాగుతుంది. ముఖ్యంగా బ్రిటిష్ పాలన కొనసాగుతున్న సమయంలో 1854 నుంచి 1878 మధ్య జరిగిన చారిత్రక పరిణామాలను ఆధారంగా చేసుకుని ఈ కథను రూపొందిస్తున్నట్లు మేకర్స్ ఇప్పటికే వెల్లడించారు. విజయ్ దేవరకొండ ఈ సినిమాలో ఇంతకుముందెన్నడూ చూడని విధమైన పాత్రలో కనిపించనున్నారని టాక్. పీరియాడిక్ ప్రపంచం, భారీ యాక్షన్ సన్నివేశాలు, అప్పటి కాలానికి సంబంధించిన సెట్స్, విజువల్స్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని తెలుస్తోంది.



# మరోమారు సుక్కుతో రామ్‌చరణ్ జోడీ

టాలీవుడ్ నుంచి రాబోతున్న అత్యంత క్రేజీ ప్రాజెక్టుల్లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, స్టార్ దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమా కూడా ఒకటి. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' టాలీవుడ్‌లో ఎంతటి సంచలన విజయాన్ని నమోదు చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఈ హిట్ కాంబినేషన్ మరోసారి జతకట్టబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. రామ్ చరణ్ ఇటీవల 'పెద్ది'తో భారీ విజయాన్ని అందుకోగా, మరోవైపు సుకుమార్ 'పుష్ప 2'తో పాన్ ఇండియా స్థాయిలో సంచలనాత్మక విజయాన్ని నమోదు చేశారు. తమ తమ కెరీర్‌లో భారీ విజయాల తర్వాత ఈ ఇద్దరూ మరోసారి కలిసి పనిచేయబోతుండటం ఈ ప్రాజెక్ట్‌పై మరింత హైప్‌ను పెంచుతోంది. అంతేకాదు, 'రంగస్థలం' వంటి ఐకానిక్ సినిమాను అందించిన కాంబినేషన్ కావడంతో ఈసారి ఎలాంటి కథతో ప్రేక్షకుల ముందుకు వస్తారనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. సుకుమార్ మార్క్ కథనం, వేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై నిర్మాత రవి శంకర్ చేసిన తాజా వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434